తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

**వరంగల్ - ఆదిలాబాద్**

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

బుధవారం
7 జనవరి 2026 | పేజీలు : 08



# ఏం కొనేటట్టులేదు.. ఏం తినేటట్టులేదు





## నూతన సంవత్సరంలో చికెన్, కోడిగుడ్ల ప్రియులకు షాక్...!

- కొండెక్కిన కోడి... పెరిగిన కోడిగుడ్ల ధరలు...
- ఆందోళనలో వినియోగదారులు
- కోళ్ల ఫామ్ లలో తగ్గిన కోళ్ల ఉత్పత్తులు...
- సంక్రాంతి, మేడారం జాతర వరకు కిలో చికెన్ రూ.400 వరకు పెరిగే అవకాశం....

**నూతన సంవత్సరంలో చైన్ ప్రియులకు షాక్ తగిలినట్లు అయింది. ఒక్కసారిగా కోళ్లు, కోడిగుడ్ల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. ఇళ్లలో ఏ పండుగొచ్చిన, ఆదివారం వచ్చిన, ఇంటికి చుట్టాలు వచ్చిన పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా చైన్ మీదనే ఆధార పడతారు. ఇక ఆదివారం సెలవు వచ్చిందంటే చాలు అధిక శాతం ఇళ్లలో చైన్ వండుకొని తినాల్సిందే. అలాంటిది ప్రస్తుతం ఈ కొత్త సంవత్సరం ప్రారంభం అయినప్పటి నుండి చైన్ ధరలు విపరీతంగా పెరగడంతో చికెన్ ప్రియులకు షాక్ తగిలినట్లు అయింది.**

**- చెన్నూరావుపేట, జనవరి 6 (జనం సాక్షి) :**

**కొండెక్కిన కోడి... పెరిగిన కోడిగుడ్ల ధరలు...**

ఈ ఏడాది నూతన సంవత్సరం ప్రారంభంలోనే కోడి మాంసం ధర ఒక్కసారిగా పెరిగిపోయింది. గత ఏడాది డిసెంబర్ నెలలో 200 నుంచి 240 మధ్య ఉన్న కిలో చైన్ ధర అమాంతం ఒక్కసారిగా పెరిగిపోయింది. ప్రస్తుతం మార్కెట్ లో కిలో చైన్ ధర ట్రిపుల్ సెంచరీకి చేరి రూ.280 నుండి రూ. 300 వరకు ధర పలుకుతోంది. కోడి మాంసమే కాదు.. అటు కోడి గుడ్ల ధరలు కూడా వినియోగదారులకు షాక్ ఇచ్చినట్లు అయింది. గత డిసెంబర్ నెలలో ఒక్క గుడ్డుకు రూ.6 నుండి 7 వరకు ఉన్న ధర ప్రస్తుతం మార్కెట్‌లో ఒక్క గుడ్డు ధర రూ.8 నుండి 9 గా పలుకుతోంది. అటు పెరిగిన కోడి మాంసం ఇటు గుడ్ల ధరలను చూసి రేట్లు ఇంతలా ఉంటే చైన్, గుడ్లు తినేదెలారా..

మిగతా 8లో..



## సిబ్బంది వసతి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

- జాతర బందోబస్తు కోసం వచ్చే సిబ్బందికి తగిన వసతులు కల్పించాలి....
- సిబ్బంది కి కల్పించే వసతులలో అలసత్వం వహించరాదని ఆదేశించిన జిల్లా ఎస్పీ
- జాతర కి ప్రజల రాక పోకలు పెరిగిన నేపథ్యంలో త్వరిత గతిన ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశం
- ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్

ములుగు బ్యూరో,జనవరి07(జనం సాక్షి): మేడారం మహా జాతరఉ2026 దగ్గర పడుతున్న నేపథ్యంలో మహా జాతర బందోబస్త్ కోసం వచ్చే సిబ్బంది కోసం చేసే వసతి ఏర్పాట్లపై ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతర తేదీలు దగ్గర పడుతున్నందున ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బందికి తగిన వసతులు కల్పిస్తే వారు పూర్తి స్థాయిలో నిబద్ధత గా పని చేసే అవకాశం ఉందని, అందువలన వారి కల్పించే వసతులలో నిర్లక్ష్యం పాటించరాదని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష మిగతా 8లో..

## ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 6, (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు, పొరపాట్లు ఉన్నట్లయితే మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా అందించినట్లయితే సవరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని మున్సిపాలిటీ లు, మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 149 వార్డులకు గాను, 2 లక్షల 94 వేల 641 మంది ఓటర్లు ఉన్నారని, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 264, లక్షట్టిపేట మున్సిపాలిటీలో 30, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 68, చెన్నూరు మున్సిపాలిటీలో 36, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 45 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల విషయంలో అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని తెలిపారు. డి లిమిటేషన్



ప్రక్రియలో నిర్ధారణ చేసిన హద్దుల ప్రకారమే ముసాయిదా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, మార్పులు ఏమైనా ఉన్నట్లయితే సరి చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు తమ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేయాలని, తమ పరిధిలో డబల్ ఓట్ల సంబంధిత సమాచారం ఈ ఆర్ ఓ లకి ఇవ్వాలని, డబల్ ఓట్లు ఉన్నట్లయితే ఎ.డి.ఎస్. (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా ద్వారా ద్వారా ఓటు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన ప్రచురించబడిన ఓటరు జాబితా ప్రకారమే ముసాయిదా జాబితా తయారు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, మిగతా 8లో..

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో వేదం స్కూల్ విద్యార్థుల సత్తా




**నిర్మల్ బ్యూరో, జనవరి06,(జనంసాక్షి)**కరీంనగర్ పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్?2026లో వేదం గ్లోబల్ స్కూల్‌విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు బహుమతులు, ట్రోఫీలు గెలుచుకున్నారు.
ఈ పోటీల్లో కటా విభాగంలో రిత్విక్, సుశాంత్, గోల్డ్ మెడల్స్ సాధించగా, రీతుల్ , విహాన్, బ్రాంజ్ మెడల్స్‌తో సత్తా చాటారు.కుంటే విభాగంలో ఎస్. చరణ్,, డి. మనితేజ , ఫస్ట్ ప్లేస్ ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. విశాల్ , భరద్వాజ్ సెకండ్ ప్లేస్ సాధించగా, నిత్యా), ఎల్. మనస్విట్ , థర్డ్ ప్లేస్‌తో మెరిశారు.విజేతలకు గోజోరియా అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ సురభి వేణుగోపాల్, ఇందిరా సురభి, అన్వేష్ రెడ్డి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వేదం గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ కే. భూపాల్ మరియు ప్రిన్సిపల్ శ్వేత వీణ విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి రాష్ట్రస్థాయి విజయాలు మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు.

## దేవస్థాన నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక



**కడెం: జనవరి 5(జనం సాక్షి)** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన నూతన కార్యవర్గ కమిటీ ను గ్రామస్తులు భక్తుల సమక్షంలో సోమవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.లింగాపూర్ గ్రామ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ అధ్యక్షులు గాతరి గంగాధర్,శాధికారి: బాజగోని రంజిత్ గౌడ్,ఉపాధ్యక్షులు గా కసుల సతీష్, మాదాసు పెద్దోళ్ల నర్సయ్య,ప్రధాన కార్యదర్శి గా ముస్కు రాజేందర్ రెడ్డి,కార్యదర్శి గా బొంగు చిన్న వెంకా గౌడ్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులకు గ్రామస్తులు,భక్తులు శాలువాలు కప్పి సన్మానం చేశారు.తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన గ్రామ పెద్దలకు, భక్తులకుసభ్యులు నూతన కార్యవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన కార్యవర్గ సభ్యులకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి రంజిత్, ఉప సర్పంచ్ కమ్మల స్వామి, పడాల రాజేష్, మాదాస్ నాగేష్, భాస్కర్, రాజేందర్, సుతారి రాకేష్ గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన 83 సెల్‌ఫోన్ల రికవరీ బాధితులకు అప్పగించిన నిర్మల్ పోలీసులు




**నిర్మల్ బ్యూరో, జనవరి06,(జనంసాక్షి)** నిర్మల్ జిల్లా ఎస్పీ .జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు, మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన నిర్మల్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో చోరీకి గురైన 83 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. వీటి విలువ సుమారు రూ.9.96 లక్షలు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సెల్‌ఫోన్ పోయినా లేదా చోరీకి గురైనా లిలిలి.ఇవతితీ.ఐనీల.తిని లో వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. సీఈఐఆర్ ద్వారా ఫోన్లను త్వరగా గుర్తించి స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1,910 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు వెల్లడించారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ కొనుగోలు?విక్రయాలపై కఠిన పర్యవేక్షణ చేపట్టాలని, అనుమానాస్పద ఫోన్లు కొనరాదని ప్రజలకు సూచించారు.మొబైల్ రికవరీలో ప్రతిభ చూపిన ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీ జానకీ షర్మిల అభినందించారు.

# గ్రామాల్లో ప్రజాబాట కార్యక్రమం




**మరిపెడ జనవరి 6(జనంసాక్షి)** తెలంగాణ ఉత్తర విద్యుత్ సంస్థ వరంగల్ సీఎండి కర్ణాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లోని గ్రామాల్లో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులకు గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్స్ లోపు వినియోగం వున్న వారికి ఉచిత విద్యుత్ ను అలాగే రైతులకు వ్యవసాయానికి ఉచితం గా విద్యుత్ ను అందచేస్తున్నట్లు తెలిపారు. మరిపెడ మండలం లోని చిలంచెర్ల, గుండేపూడి, దారవత్ తండ గ్రామాలలో "ప్రజా బాట " కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా విద్యుత్ వినియోగదారుల యొక్క సమస్య లను నేరుగా వారి వద్ద కు వెళ్లి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా వినియోగదారులు వారికీ ఏమైనా విద్యుత్ సమస్య లు ఉంటే 1912 టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదిచి పరిష్కరించు కోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమాలలో స్థానిక విద్యుత్ శాఖ ఏడిఈ మరిపెడ ఎం. శ్రీ నివాస రావు, ఏఈ మరిపెడ ఏ. పావని, ఏఈ నరసింహులపేట, ఆర్. పాండు, ఏఈ ఎల్లంపేట ఎండీ. రూబీన, ఏఈ చిన్నగూడూర్ స్థానిక సబ్ ఇంజనీర్స్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ భద్రతా సూత్రాలను పాటిస్తూ పొదుపుగా వాడుతూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అధికారులు కోరారు.

# హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం




**తొర్రూరు, జనవరి 6 (జనం సాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వందలాదిగా తొర్రూరు ప్రాంతం నుంచి కదలి రావాలని నేడు స్థానిక విశ్రాంతి భవనం తొర్రూర్ లో బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ×ఏఐటియుసి గౌరవాధ్యక్షులు ఓమా బిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్× మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు దేశంలో ఫాసిస్టు ఃఏఖ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులు కు బుద్ధి చెబుతామన్నారు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు శ్రేయులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి ఖమ్మంలో కదం తొక్క పోతున్నామని హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం పేరుతో వందలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి యాకయ్య, కే వీరన్న, ఎన్ వెంకన్న, ఏ బిక్షపతి, సంపత్, బి .యాకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా రూపకల్పనకు పార్టీల సహకారం అవసరం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**పొరపాట్లు లేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, టీపీఓ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా సామగ్రి అందజేత




**బోథ్, జనవరి 06 (జనంసాక్షి)** మండలంలోని సంగ్విపల్లె గ్రామానికి చెందిన పలువురు యువకులకు మంగళవారం బోథ్ ఎస్ఐ శ్రీ సాయి పలు క్రీడా సామాగ్రిని అందజేశారు.క్రీడల పట్ల ప్రతి ఒక్క యువకుడు ఆసక్తి చూపాలని చెడు వ్యసనాలకు,మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలన్నారు .కార్యక్రమంలో మోహన్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్లకు సురక్షిత దూరం పాటించాలి

## బెల్లంపల్లి రూరల్ ఏడీఈ రవికుమార్




**బెల్లంపల్లి, జనవరి 6, (జనంసాక్షి)**రైతులు విద్యుత్ లైన్లకు సురక్షిత దూరం పాటించాలని బెల్లంపల్లి రూరల్ ఏడీఈ రవికుమార్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం నందులపల్లి, ఘన్పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజా బాట, విద్యుత్ భద్రతా అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలకు విద్యుత్ భద్రతా చర్యలు, వ్యవసాయ మోటార్ల సురక్షిత వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ భద్రతా సూచనలు చేశారు. తెగిపోయిన, వేలాడుతున్న, నేలపై పడ్డ విద్యుత్ తీగలను తాకవద్దని, అటువంటి సందర్భాల్లో వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని అన్నారు. లో టెన్షన్ లైన్స్ నుంచి అక్రమ కనెక్షన్లు తీసుకోవడం ప్రమాదకరమని, చట్టవిరుద్ధమని తెలిపారు. ప్రజలు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన విద్యుత్ పరికరాలు, వైరింగ్ సామగ్రిని మాత్రమే ఉపయోగించాలని సూచించారు. పిల్లలను విద్యుత్ ఉపకరణాల దగ్గరికి అనుమతించవద్దని, విద్యుత్ లోపాలను స్వయంగా సరిచేయడానికి ప్రయత్నించవద్దని, కేవలం అధికారిక విద్యుత్ శాఖ సిబ్బందిని మాత్రమే సంప్రదించాలన్నారు. రైతులు తమ వ్యవసాయ పంపు సెట్లకు సరైన ఎర్తింగ్ కలిగి ఉండేలా చూడాలన్నారు. తడి చేతులతో, తొడుగులు లేకుండా మోటార్లు ఆపరేట్ చేయవద్దన్నారు. మరమ్మతులు చేయడానికి ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేయాలన్నారు. వ్యవసాయ పనుల సమయంలో విద్యుత్ లైన్లకు సురక్షిత దూరం పాటించాలన్నారు. ప్రజలందరూ విద్యుత్ భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఈ రాజన్న, సబ్ ఇంజనీర్ పవన్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని వైన్ షాప్



## పట్టించుకోని అధికారులు

**బెల్లంపల్లి, జనవరి 6, (జనంసాక్షి)**21 సంవత్సరాల లోపు వారికి మద్యం విక్రాయించరాదనే కఠిన నిబంధనలు ఉన్నప్పటికీ బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని దుర్గా వైన్స్ షాప్ నిబంధనలను పాటించడం లేదని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వైన్ షాపులో 21 సంవత్సరాల లోపు వారికి మద్యం విక్రయాలు జరపరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ షాప్ నిర్వాహకులు మాత్రం కాసులకు కక్కుర్తి పడి నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. 21 సంవత్సరాల లోపు వారికి మద్యం అమ్మితే వారు మద్యానికి బానిసయ్యే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వం వారికి మద్యం విక్రయించడం నిషేధించింది. అయినను దుర్గా వైన్స్ యాజమాన్యం నిబంధనలను బేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. అంతే కాకుండా 21 సంవత్సరాలోపు యువకులకు పర్మిట్ రూము లోనే మద్యం సేవించే అవకాశం కల్పించడంతో షాపు ముందు మద్యం మత్తులో గొడవలకు దిగి న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఇటీవల వైన్ షాపు ముందు ఒక వ్యక్తి బైక్ పై వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తి మద్యం మత్తులో బైక్ వెళుతున్న వ్యక్తిపై దాడి చేసి చీకట్లోకి పారిపోయాడు. దాడికి గురైన వ్యక్తి తేరుకొని చూసే సరికి అక్కడ ఎవరు లేక పోవడం గమనార్హం. ఇలాంటి సంఘటనలు జరుగకుండా అరికట్టాల్సిన అధికారులు మాత్రం మామూళ్ళ మత్తులో పడి నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. 21 లోపు వారికి మద్యం విక్రయిస్తే చిన్న వయసులోనే మద్యానికి బానిసై వారు సంఘవిద్రోహ శక్తులుగా మారే ప్రమాదం ఉంది. మద్యం మత్తులో నేరాలకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ప్రమాదం సైతం ఉంది. అందుకే వారికి ప్రభుత్వం మద్యం విక్రయాలపై నిషేధం విధించింది. అయినా షాపు యాజమాన్యం మాత్రం ఎవరు ఎక్కడ పోతే. మాకేంటి మాకు మాత్రం డబ్బులు వస్తే చాలు అనే చందంగా వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అంతే కాకుండా బెల్టు షాపులను ప్రోత్సహించడానికై షాపును నిర్ణీత సమయం అనేది లేకుండా ఇష్టం వచ్చినప్పుడు తెరుస్తూ, ఇష్టం వచ్చినప్పుడు బంద్ చేస్తున్నారని, దీంతో మద్యం కొనుగోలు కోసం వచ్చిన వారు తప్పని పరిస్థితులలో బెల్టు షాపుల వద్ద ఎక్కువ మొత్తం చెల్లించి మద్యం కొనక తప్పని పరిస్థితి కల్పిస్తున్నారని అంటున్నారు. ఇలా నిబంధనలను ఉల్లంఘిస్తున్న వైన్ షాపు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈవిషయమై అబ్కారీ అధికారులను వివరణ కోసం సంప్రదించగా వారు స్పందించలేదు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



## గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీలత తిరుపతి గౌడ్

**రేగొండ,జనవరి 06( జనం సాక్షి):**పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని భగీర్తిపేట గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీలత తిరుపతి గౌడ్ అన్నారు.మంగళవారం మండలంలోని భాగీర్తిపేట రెండవ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు.ముందుగా ముఖ్య అతిథిలుగా విచ్చేసిన వారికి పిల్లలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.అనంతరం పిల్లలతో అన్నప్రాసన,అక్షరాభ్యాసం, రక్తహీనత నివారించుట గురించి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు భాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలకు అందించే కోడిగుడ్లు పాలు, బాలామృతాన్ని ఎప్పటికప్పుడు సక్రమంగా పంపిణీ చేయాలని సిబ్బందికి తెలిపారు.అంగన్వాడి కార్యకర్త ఆర్.లలిత ఆధ్వర్యంలో గర్భిణీలు బాలింతలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనిత,సనత్ కుమార్,డా.అలేఖ్య,ఎఎన్ఎం లత,ఆశ కార్యకర్తలు జ్యోతి,పుష్పలత, హేమ గర్భిణులు,బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఘనవిజయాన్నికి ఘనసన్మానం



**నెరడిగొండ జనవరి6(జనంసాక్షి):**జిల్లా లైవ్ అధ్యక్షులు మహేందర్ జాధవ్ భార్య కల్యాణి సర్పంచ్గా ఘన విజయం సాధించిన సందర్భంగా మంగళవారం రోజున మండలంలో ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజా సమస్యలను విస్తృతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన విలేకరులకు కృతజ్ఞతగా తేనెవిందు ఏర్పాటు చేశారు. సర్పంచ్ విజయంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారానికి విలేకరుల సహకారం ఎల్లప్పుడూ అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాల్గవ స్థంభమని,ప్రజలకు నిజాలనుతెలియజేయడంలో విలేకరులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విలేకరులను శాలువాలు,పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు.అనంతరం ఏర్పాటు చేసిన తేనెవిందులో అందరూ పాల్గొని,స్నేహపూర్వక వాతావరణంలో లైవ్ అధ్యక్షులు జాధవ్ కల్యాణి మహేందర్ కు అభినందనలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేవీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బెల్లంపల్లి, జనవరి 6, (జనంసాక్షి)**మాజీ రాజ్యసభ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కేవీపీ రామచంద్రారావును మంగళవారం బెల్లంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు క్లీన్ స్వీప్ చేయడానికి అందరు కలిసి కట్టుగా పని చేసి ఫలితాలు సాధించాలని కేవీపీ నాయకులను కోరారు. నియోజకవర్గంలో పార్టీ పనితీరు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మ తర్వాత ఆలనా పాలన అంగన్వాడి కేంద్రమే

## సర్పంచ్ కొడారి ఓదెలు



**చిట్యాల, జనవరి 06( జనం సాక్షి):** మండల కేంద్రంలోని శాంతినగర్ గ్రామంలో మంగళ వారం అంగన్వాడీ టీచర్ రజిత ఏర్పాటు చేసిన సమావేశమునకు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఓదెలు , ఉప సర్పంచ్ లక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సూపర్వైజర్ జయసుధ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో సమయపాలన 9 గంటల నుంచి నాలుగు గంటల వరకు, పిల్లలకు, రుచిగా, వేడిగా భోజనం పెట్టాలని అదేవిధంగా , ప్రతి నెల పిల్లల బరువులు తీయడం, బాల్య వివాహాలు అరికట్టడం, జరుగుతుందని వివరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఓదెలు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఎటువంటి సమస్యలు, అవసరాలు ఉన్న మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి పై తప్పుడు ఆరోపణలు

## న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి



**రాయపర్తి,జనవరి 06(జనంసాక్షి):**మా భూమి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ కావాలని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన ఘట న మంగళవారం జరిగింది.బాధితుడు పనస మధు కథనం ప్రకారం సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి .శివరామపురం(ఆర్ అండ్ ఆర్ కాలనీ)లోని సర్వే నెంబర్ 177,175,195 లో అన్ని పత్రాలు సరిగా చూసుకొని డీ ఏ సర్వే చేయించుకుని 26.5 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు.కావాలని కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు.గతంలో నాలుగు సార్లు సర్వే చేపించమన్నారు.అందులో ప్రభుత్వ భూమిని కలుపుకున్నారని తమపై కావాలని బురదచల్లే ప్రయత్నాలు చెయ్యడం సరికాదన్నారు.ఈ భూమిలో కొంత మచ్చ ఉమారాణి కొనుగోలు చెయ్యగా ఆమె భర్త ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడంతో ఆయన పేరు లాగి బదనాం చేసే ప్రయత్నం చెయ్యడం సరికాదన్నారు.ఎలాంటి సంబంధం లేని వారిని ఇందులోకి లాగడం విచారకరం అన్నారు.ఎ విధమైన అక్రమం జరగనప్పటికీ తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు.గతంలో నాలుగు సార్లు భూమిని కొలిపించిన తాము మరోసారి కొలిపించేందుకు సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కావాలని ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు సాగించడం సరికాదన్నారు.తమకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాస్ కు విన్నవించుకున్నారు.ఏడీ సర్వే కు పంపించి సర్వే చేయించాలన్నారు.ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు.పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## నర్మెట సీఐ అబ్బయ్య



**బచ్చన్నపేట జనవరి 6 ( జనం సాక్షి):** రోడ్డు ప్రమాదాలు నియంత్రించడంలో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని నర్మెట్ట సీఐ అబ్బయ్య అన్నారు. మంగళ వారం బచ్చన్నపేట మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలు స్థానిక ఎస్సై ఎస్.కె హమీద్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన పిల్లలకు మోటార్ సైకిల్ ఇవ్వాలని లేదంటే తల్లిదండ్రులతోపాటు పిల్లలకు కూడా జైలు శిక్షతోపాటు జరిమానా ఉంటుందని తెలిపారు. ఎవరైనా మోటార్ సైకిల్ పై బయలుదేరేముందు హెల్మెట్ తీసుకెళ్లాలని చెప్పాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ల ఆవిష్కరణ



**చెన్నారావుపేట, జనవరి 6(జనం సాక్షి):** పిఆర్టియు టిఎస్ 2026 క్యాలెండర్లను చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డిలు ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఆవరణలో పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో వాల్ క్యాలెండర్లు, టేబుల్ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిఆర్టి యు టిఎస్ మండల అధ్యక్షులు పూజరి సురేందర్, ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి. సుధాకర్ రెడ్డి, జి. ఇంద్ర కర్ణాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శశిధర్, మండల ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, జిల్లా బాధ్యులు నరసింహారెడ్డి, సీనియర్ సభ్యులు, ప్రాథమిక సభ్యులు సంతోష్, జి. సుందర్, వి. కిషోర్, ఆర్. శ్రీనివాసరెడ్డి, ఎం. శ్రీనివాస్, మంచాల రమేష్, వేద ప్రకాష్, డి. రామాచారి, సరోజన, వి. ఆంజనేయులు, పరమేశ్వర్, శ్రీనివాస్, రవి చందర్, కిరణ్ కుమార్, బి. రాజు, గంగాధర్, శ్రీహరి, దస్రు, ఎం. రాజు, విష్ణు, రాజు, రమేష్, డి.రాజు, రత్న కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయినీలు, ఎంఆర్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**భీమదేవరపల్లి:జనవరి 6 (జనం సాక్షి)** కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఐదు జిల్లా పరిషత్ హై స్కూళ్లలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.మంగళవారం భీమదేవరపల్లి, ముల్కనూర్ (బాలురు, బాలికలు), మల్లారం, కొత్తకొండ జిల్లా పరిషత్ హై స్కూళ్లలో చదువుతున్న మొత్తం 81 మంది పదో తరగతి విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్లను అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం పరీక్ష ప్యాడ్లు అందిస్తూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ 2011 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నట్లు తెలిపారు. గణితం, సైన్స్ విషయాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందిస్తున్నామని,పదో తరగతిలో స్కూల్ టాపర్లకు మండల స్థాయిలో ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు.ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మొత్తం 10 వేల పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్‌గా : బొజ్జపురి అశోక్ ముఖర్జీ

## అనుభవం,ప్రజాసేవకు గుర్తింపుగా నియామకం



**భీమదేవరపల్లిజనవరి 06(జనం సాక్షి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన బొజ్జపురి అశోక్ ముఖర్జీకి రాజకీయాలు వారసత్వంగా వచ్చిన సేవా బాటగా చెప్పుకోవచ్చు.నిజాం రజకార్ల అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించిన బొజ్జపురి వెంకటయ్య కుమారుడిగా ఆయన చిన్నతనమే ప్రజా సమస్యలు సామాజిక అన్యాయాలపై అవగాహన పెంచుకున్నారు.నిజాం కాలంలో గ్రామీణ ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, దమనకాండలను దగ్గరగా చూసిన కుటుంబ నేపథ్యం ఆయన రాజకీయ ఆలోచనలకు పునాది వేసింది.ప్రజాసేవే ధ్యేయంగా 1986 సంవత్సరంలో రాజకీయ రంగంలోకి అడుగుపెట్టిన అశోక్ ముఖర్జీ, అప్పటి నుంచి నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల కోసం పోరాటం చేస్తున్నారు. వార్డు నెంబర్ ప్రతినిధిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, క్రమంగా గ్రామ సర్పంచిగా,మండల పరిషత్ అధ్యక్షుడిగా (ఎంపీపీ)జిల్లా జడ్పిటిసి సభ్యుడిగా ఎన్నికై వివిధ కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు.ప్రతి పదవిలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అధికారులను ప్రశ్నించడంలోనూ ప్రజల హక్కుల కోసం పోరాడడంలోనూ వెనుకడుగు వేయని నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.గ్రామీణ అభివృద్ధి,తాగునీటి సమస్యల పరిష్కారం అంతర్గత రహదారుల నిర్మాణం,విద్యుత్ సదుపాయాల మెరుగుదల పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చేయడంలో ఆయన చేసిన కృషిని ప్రజలు గుర్తుచేసుకుంటున్నా రురాజకీయ అనుభవంతో పాటు పరిపా లనా అవగాహన ప్రజలతో గాఢమైన అనుబంధం ఉన్న నేతగా అశోక్ ముఖర్జీ అన్ని వర్గాల్లో ఆదరణ పొందారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు ఉద్యమాల్లో పాల్గొనడం అవసరమైనప్పుడు అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి సాధించడం ఆయన రాజకీయ శైలికి నిదర్శనంగా నిలిచాయి.

ఈ సుదీర్ఘ రాజకీయ అనుభవం ప్రజాసేవ పట్ల నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్‌గా అశోక్ ముఖర్జీని నియమించారు.ఈ నియామకం పట్ల నియోజకవర్గ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.శతాబ్దాల చరిత్ర కలిగిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఈ నియామకం కొత్త దిశను చూపుతుందని భక్తులు భావిస్తున్నారు. ఆలయంలో మౌలిక వసతుల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పన, జాతరలు?పండుగలను మరింత ఘనంగా నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా నూతన చైర్మన్ బొజ్జపురి అశోక్ ముఖర్జీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**భీమదేవరపల్లి:జనవరి 6 (జనం సాక్షి)** కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఐదు జిల్లా పరిషత్ హై స్కూళ్లలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.మంగళవారం భీమదేవరపల్లి, ముల్కనూర్ (బాలురు, బాలికలు), మల్లారం, కొత్తకొండ జిల్లా పరిషత్ హై స్కూళ్లలో చదువుతున్న మొత్తం 81 మంది పదో తరగతి విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం పరీక్ష ప్యాడ్లు అందిస్తూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.
ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ 2011 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నట్లు తెలిపారు. గణితం, సైన్స్ విషయాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందిస్తున్నామని, పదో తరగతిలో స్కూల్ టాపర్లకు మండల స్థాయిలో ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మొత్తం 10 వేల పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ ట్రంప్ విధానాలను వ్యతిరేకించాలి




**హనుమకొండ ప్రతినిధి జనవరి 6 (జనం సాక్షి)** :వెనుజులా సార్వభౌమత్వాన్ని హరించేలా ఆ దేశంపై అమెరికా చేసిన అత్యంత పాశవీకంగా దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సీపీఐ హనుమకొండ జిల్లా విస్తృత సమావేశం రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వెనిజులాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడిని అరెస్టు చేసే అధికారం ట్రంప్ కు లేదని అన్నారు.అమెరికా చర్యలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని, వెనిజులా దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన కుటుంబాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెనిజులాపై అమెరికా దాడిని తాము వ్యతిరేకిస్తున్నామని, ఆ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రపంచ దేశాలపై ఉందని ప్రధాని మోడీ ప్రకటించాలని అన్నారు. సామ్రాజ్యవాద శక్తుల అన్యాయ చర్యలను అడ్డుకోవడానికి ప్రపంచం ఏకతాటిపై నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. వెనిజులాలో ఆయిల్ సంపదను అమెరికా వశం చేసుకోవాలని చూస్తున్నదని, ఆ దేశ సహజ వనరులను కొల్లగొట్టే అధికారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు లేదని అన్నారు.అమెరికా నిరంకుశ చర్యలను భారత దేశం వ్యతిరేకించాలని, దీనిని మోడీ స్పందించాలని అన్నారు.అలాగే భారత దేశంపై, చమురు దిగుమతులపై ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను మోడీ తిప్పి కొట్టాలని, మన దేశ అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. కాగా సీపీఐ ఆవిర్భావించి వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు జిల్లా నుండి వేలాది మంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, ఏదునూరి వెంకట్రాజం, మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం, ఎన్. అశోక్ స్టాలిన్, బాషబోయిన సంతోష్, డాక్టర్ పల్లేరు వీరస్వామి,నాయకులు మాలోతు శంకర్ నాయక్, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, కండె నర్సయ్య, రాసమల్ల దీనా, కొట్టె వెంకటేష్, మర్రి శ్రీనివాస్, యాళ్ల సంజయ్, తిరుమల, స్వరూప పాల్గొన్నారు.

# నర్సంపేటకు 59కోట్ల నిధులు మంజూరు చేయించిన

- ఎమ్మెల్యే దొంతి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసిన
- పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట జనవరి 5 (జనం సాక్షి)** నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి . మున్సిపాలిటీ అభివృద్ధికి రూపాయలు 59కోట్ల నిధులను మంజూరు చేయించిన సందర్భంగా వరంగల్ రోడ్డు కూడలి వద్ద శాసనసభ్యుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య పాలాభిషేకాలు చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్. . మంగళవారం మాట్లాడుతూ..రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా నర్సంపేట అభివృద్ధి కొరకై 59 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయిస్తూ మున్సిపల్ శాఖ ద్వారా ఉత్తర్వులు తీసుకువచ్చిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, తెలిపారుఅదే విధంగా మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మేం అభివృద్ధి చేసిన్నాము మేము నిధులు తీసుకొచ్చినామని చెప్పుకుంటున్న విషయాన్ని పట్టణ ప్రజలు గమనిస్తున్నారు అని ఆలోచించాల్సిన అవసరం ఉందని ఎందుకంటే 40 కోట్ల నిధులు తెచ్చామని చెప్పుకునే మీరు 2018 నుండి మొన్న వరకు మీ పార్టీకి సంబంధించిన వాళ్లే నర్సంపేట మున్సిపాలిటీకి చైర్మన్ గా కొనసాగారు, మీరు కూడా ఐదేండ్లు ఎమ్మెల్యేగా కొనసాగారు మీ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉందన్నా విషయం మరిచిపోవద్దని 40 కోట్ల నిధులు తెచ్చామని చెప్పి దొంగ జీవోలను తెచ్చి నర్సంపేట ప్రజలను మోసం చేసిన దుర్మార్గ వ్యక్తులు మీరు అని అన్నారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మీ చేతగానితనంతో మీరు తెచ్చిన నిధులు అంటున్నారని, పదేండ్లలో మీరు చేస్తున్న అభివృద్ధికి ఎవరు అడ్డుపడింది అని మేము అడ్డుపడ్డామా అని ప్రశ్నించారు మీ డ్రామాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని, చేసేది చెప్పే, చెప్పేదే చేసే నాయకుడు మా నాయకుడు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోదసాంబయ్య, గంధం నరేందర్, మేరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ అయూబ్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్, ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యారపు అఖిల్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నూనె పద్మ, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడేపు రమ, గద్ద జ్యోతి, కొంకిస అరుణ, బాణాల ప్రసన్న, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, నాంపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, నాడెం నాగేశ్వర్లు, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర వెంకటేశ్వర్లు, నాగెల్లి సారంగం, చింతల కార్తీక్ రెడ్డి, వేల్పుల కృష్ణ, గద్ద వెంకటేశ్వర్లు, గద్ద అఖిల్, దేశి సాయి పటేల్, మహమ్మద్ సల్మాన్, కాట అఖిల్, సాంబరాజు సుమంత్, తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా జడ్జి రమేష్ బాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా జడ్జి రమేష్ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, నేషనల్ యూత్ డే ను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేస్తే కఠిన శిక్షలు పడతాయని, లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు వాటి ఓనర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించి జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ జడ్జీలు, అడీషనల్ జడ్జి, సివిల్ జడ్జి ఏ. నాగరాజ్ గారు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, ఏఎస్పి, డిఎస్పి, ఆర్టిఓ, సిఐ, ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు



### ఎస్సై శ్రావణ్ కుమార్

**చిట్యాల, జనవరి 06( జనం సాక్షి):**సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలో నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి పక్షులకు, మానవ ప్రాణాలకు ముప్పు కలిగించే చైనా మాంజా వినియోగంపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిషేధం వేధించిందని తెలిపారు. చైనా మంజాను నిల్వ ఉంచిన లేదా విక్రయించినా వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. బైకులపై వెళ్లే ప్రయాణికుల మెడకు చైనా మాంజా దారం చుట్టుకొని గతంలో అనేక ప్రాణాపాయ సంఘటనలు జరిగా యని దానిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎవరైనా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రావణ్ కుమార్ సూచించారు.

## పంచాయితీ సెక్రటరీలో సమస్యలను, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి



**చిట్యాల, జనవరి 06( జనం సాక్షి):** పంచాయతీ సెక్రటరీల సమస్యలను, వారికి రావలసిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని టిఎన్జీవోఎస్ యూనియన్ చిట్యాల తాలూకా జిల్లా అధ్యక్షులు బూరుగు రవికుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో టీఎన్జీవోఎస్ యూనియన్ చిట్యాల తాలూకా కార్యవర్గ సమావేశం అడగాని సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బూరుగు రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డీఏలను వెంటనే ప్రభుత్వం రిలీజ్ చేయాలని తెలిపారు. అలాగే ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పించి, హెల్త్ కార్డులను ప్రవేశపెట్టాలన్నారు. రైతు వేదిక నిర్వహణకు సిబ్బందిని నియమించాలని, ఏఈఓ లకు రైతు వేదిక వద్ద ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసోసియేట్ అధ్యక్షులు కే సురేందర్ రెడ్డి, చిట్యాల తాలూకా కార్యదర్శి రమణకుమార్, కోశాధికారి ప్రేమ్ కుమార్, తాలూకాకు సంబంధించిన మూడు మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## చిన్నారులకు రూ. 6 వేల ఆర్థిక సహాయం

### ముందుకు వచ్చిన లింగాపురం శివాజీ యూత్

**చెన్నారావుపేట, జనవరి 6 (జనం సాక్షి)**: పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులకు లింగాపురం శివాజీ యూత్ ఆధ్వర్యంలో రూ.6 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. ఇదే గ్రామానికి చెందిన పల్లాటి సబిత ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందింది. ఆమె మృతితో ఇద్దరు చిన్నారులు దేవిక, సహస్రలు పెద్దదిక్కును కోల్పోయారు. మృతురాలి భర్త లింగన్న, ఇద్దరు కూతుళ్లు దేవిక, సహస్రలకు రూ.6 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షులు ఓరుగంటి కమలహాసన్, ప్రధాన కార్యదర్శి తిక్క నమిండ్ల విక్రం, రామగిరి యుగంధర్, సందీప్, తాళ్లపెల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాస్ రావు



**బెల్లంపల్లి, జనవరి 6, (జనంసాక్షి )**విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. మంగళ వారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వ ఆంటీ న్యూరోటిక్స్ బ్యూరో ఈగల్ సంస్థ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల వినియోగ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు యుక్త వయసులో అనేక దుర్వ్యసనాలు ఆకర్షితులవుతున్నారని, డ్రగ్స్ మహమ్మారి బారిన పడి జీవితాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని, చదువు పైన దృష్టి కేంద్రీకరిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఉపదేశించారు. మాధకద్రవ్యాలను వినియోగి ంచినా, అమ్మినా ఎలాంటి కఠినమైన చట్టాలు ఉంటాయో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అవునూరి అంజయ్య, స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ సింగతి ఉపేందర్, తిరుమల దేవి, కృష్ణవేణి, సోమయ్య, నరేందర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# కోయగూడ గ్రామ పంచాయతీ లో మంచి నీటి సమస్య పై దృష్టి సర్పంచ్ పోరిక సరిత



**ఏటూరునాగారం,జనవరి 06(జనంసాక్షి).**మండలం లోని కోయగూడ గ్రామ పంచాయతీ లో రాంనగర్, లంబాడి తండా, పప్కాపూర్, గ్రామాలలో 20 రోజులలో మంచి నీటి పైప్ లైన్, గెట్ వాల్స్, మిషన్ భగీరథ పైప్ లైన్ సమస్య లేకుండా చేపిస్తానని, చిన్న చిన్న సమస్య ఉన్న చోట వెంటనే పరిష్కారం చెయ్యాలని గ్రామ పంచాయతీ సిబ్బంది కి సర్పంచ్ పోరిక సరిత, చెప్పారు. అలాగే రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వంట గదిలేక మధ్యాహ్న భోజనం వంట చేసేవారు వర్షంలో ఎండలో వండుతున్నారు. ఈ సమస్యని వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వంటగది మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గార గాంధీ, వార్డు సభ్యులు గద్దె జయకృష్ణ, కారోబార్ ఇర్సవడ్ల రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో జెసి ఆకస్మిక తనిఖీ



**ఆత్మకూరు, జనవరి 6 (జనం సాక్షి):** ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎన్ రవి ఆకస్మిక తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను సాదా బైనామాలు 22 రికార్డ్ లను సర్టిఫికెట్స్ ను తనిఖీలు చేసి అనంతరం అధికారులతో మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామా పరిశీలించి రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అలాగే ప్రభుత్వ భూములను రక్షించవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని ఎక్కడ సెంటు భూమి కూడా వదల వద్దని జాయింట్ కలెక్టర్ అధికారులను సూచించినట్టు తెలిసింది. ఇప్పటికే మండలంలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైనట్లు మా దృష్టికి వచ్చింది. వాటిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదు అని అధికారులకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిసింది. ఈ తనిఖీల్లో తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భాస్కరాచారి, పరకాల ఆర్డిఓ కే నారాయణ, ఆత్మకూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఫరూక్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత, విస్తృత ఏర్పాట్లు



**భీమదేవరపల్లి:జనవరి 06 (జనం సాక్షి)**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో జరుగుతున్న శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.ఈ సందర్భంగా డీసీపీ కవిత,ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై రాజు కలిసి జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మార్గాలను పరిశీలించారు.ప్రతి సంవత్సరం కొత్తకొండ జాతరకు వేలాదిగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఈసారి ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులు తమ వాహనాలను సులభంగా పార్క్ చేసుకునేలా ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.జాతర సమయంలో ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మల్లారం,అక్కన్నపేట, వేలూరు వైపుగా వెళ్లే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెట్రోల్ బంక్ పక్కనుండి ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మార్గం ద్వారా జాతర రద్దీని నివారించి వాహనాలు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.భక్తుల భద్రత సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తోందని డీసీపీ కవిత పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు పోలీసుల సూచనలను పాటిస్తూ సహకరించాలని ఆమె కోరారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినావెంటనే స్పందించేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు.కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు శాంతియుతంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అనంతరం వీరభద్ర స్వామి భద్రకాళి సమేత స్వామివారిని దర్శించుకున్నారు.

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి




**వరంగల్ ఈస్ట్, జనవరి 06 (జనం సాక్షి)**రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ పోలీసు అధికారుల సమన్వయంతో పోచంమైదాన్ కూడలిలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, సెంట్రల్ జోన్ డిసిపి.ధార కవిత, ఏఎస్పి శుభం, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, వరంగల్ భారత్ అసియేషన్ ప్రెసిడెంట్ వలస.సుధీర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత, మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టీ.జయపాల్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ "రోడ్డు భద్రత పై అవగాహన అత్యంత ముఖ్యమైన అంశం అని పేర్కొన్నారు రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను నాశనం చేస్తున్న విషాద కథలుగా మారుతున్నాయని తెలిపారు.అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం ఇవన్నీ ట్రాఫిక్ ఉల్లంఘనలుగా తెలిపారు. ఒక్క క్షణపు నిర్లక్ష్యం ఒక ప్రాణాన్ని తీస్తుంది కావున వాహనదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.రోడ్డు నియమాలు మీ ప్రాణాలను, మీ కుటుంబాల భవిష్యత్తును కాపాడేందుకు రూపొందించబడ్డాయి. ట్రాఫిక్నియమాలు పాటించడం మనందరి బాధ్యత గా తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంమనందరి సామూహిక బాధ్యతగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిపి ధార.కవిత మాట్లాడుతూ "అతివేగం,ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం చిన్న తప్పులు కావు, ప్రాణాంతక తప్పులుగా సూచించారు. రోడ్డు నియమాలు తప్పకుండా పాటించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్గి ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారు ప్రచురించిన ట్రాఫిక్ నియమాల పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం సుమారు 200 మంది విద్యార్థులచే ప్లకార్డులతో, నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, వాహనదారులతో ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రతిజ్ఞ చేపించారు. కూడలి వద్ద న్యాయమూర్తులు, పోలీసు అధికారులు హెల్మెట్ ధరించిన వాహనదారులకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు.

# కాల్చితే కాలుష్యం... కలియ దున్నితే భూసారం



చెన్నారావుపేట, జనవరి 6(జనం సాక్షి): వరి కొయ్యలు, ప్రత్తి పంటల అవశేషాలను కాల్చితే కాలుష్యం జరుగుతుందని భూమిలో కలియ దున్నడం వలన భూసారం పెరుగుతుంది.పత్తి, వరి పంటల వ్యర్థాలను కలియ దున్నడం మూలంగా భూసారాన్ని పెంచవచ్చు. అంతేకాక పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పంట వ్యర్థాలను కాల్చకుండ భూమిలో కలియబెట్టడం ద్వారా రైతులకు, నేలకు చాలా మేలు జరుగుతుంది. పంటల అవశేషాలను కాల్చకుండా కలియ దున్నాలని వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ సూచించారు.నేలలో కలియ దున్నే పద్ధతి...పత్తి లేదా వరి కోత తర్వాత మిగిలిన వరి కొయ్యలను, ప్రత్తి మొదళ్ళ వ్యర్థాలను చిన్న ముక్కలుగా శ్రేడ్డర్ ద్వారా కత్తిరించి, రోటవేటర్ లేదా మల్చర్ వంటి యంత్రాలతో భూమిలో కలియదున్నాలి.వ్యర్థాలను త్వరగా కుళ్ళబెట్టడానికి, భూమిలో కలియబెట్టే ముందు సింగిల్ సూపర్ పాస్పేట్ ఎకరాకు 50 కిలోల చొప్పున వాడడం ద్వారా లేదా బయోడీకంపోజరు ఉపయోగించడం ద్వారా త్వరగా వ్యర్థాలను కుల్లింప చేయవచ్చును. అలాగేకలుపు మొక్కల పెరుగుదలను కూడా తగ్గించవచ్చును.కాల్చకుండా ఉంటే కలిగే ప్రయోజనాలు...మొక్కలకు కావలసిన ప్రధాన పోషకాలు, సూక్ష్మ పోషకాలతో పాటు సేంద్రియ కర్బనము లభిస్తుంది.రసాయన ఎరువుల వినియోగం పెరిగి, సాగు ఖర్చును తగ్గించుకోవచ్చు.నేల ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. అలాగే తేమను సంరక్షిస్తుంది.కలుపు మొక్కల పెరుగుదలను తగ్గిస్తుంది .భూమి కోతకు గురికాకుండా కాపాడుతుంది. రసాయన ఎరువులను తగు మోతాదులో తగ్గించి వాడడము వలన సాగు ఖర్చు తగ్గుతుంది .పంట వ్యర్థాలను విలువైన వనరుగా మారుస్తుంది కాలుష్యాన్ని నివారిస్తుంది.భూసారం మరియు సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరుగుతాయి.భూమిలో నీటిని నిల్వ చేసుకునే తగ్గుతుంది.చీడపీడల ఉద్ధృతి కూడా తగ్గుతుంది. ముఖ్యంగా ప్రత్తిలో గులాబీరంగు పురుగు ఉధృతి తగ్గుతుంది.కావున ఎట్టి పరిస్థితుల్లోనూ పంట వ్యర్థాలను కాల్చవద్దు.పంట వ్యర్థాలను కాల్చడం వల్ల తీవ్రమైన నష్టాలు...పంట వ్యర్థాలను కాల్చడం మూలంగా భూమిలో ఉండే మేలు చేసే సూక్ష్మజీవులు వానపాములు చనిపోతాయి.కాల్చకు ండా, భూమిలో కలియదున్నడం పాటించడం ద్వారా రైతులు లాభప డటమే కాకుం డా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడి అధిక దిగుబడి పొందవచ్చును.

# శాస్త్రీయ దృక్పథంకై విద్యార్థులు పోరాడాలి

## సమాజాన్ని ప్రభావితం చేయాలి

## జే ఎన్ యు ప్రొఫెసర్ వికాస్ వాజ్పేయి




**వరంగల్ ఈస్ట్, జనవరి 06 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు వరంగల్ పట్టణ కేంద్రంలోని పోచం మైదాన్ దగ్గర అబ్బూస్ ఫంక్షన్ హాల్ నందు ఎంతో ఉత్సాహపరితంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యూ బిగిపిడికిలి జెండాను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఆహ్వాన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ తొలిపలుకులు మాట్లాడారు అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమైంది. ప్రతినెల సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అమరవీర సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించి జోహార్లు అర్పించింది.

ఈ సందర్భంగా ప్రతినిధుల సభను ఉద్దేశించి ప్రారంభ ఉపన్యాసం జేఎన్యు ప్రొఫెసర్ వికాస్ వాజ్పేయి మాట్లాడుతూ ప్రగతిశీల ఉద్యమాలకు ఆద్యం పోసిన ఒక విప్లవ విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ అని కొనియాడారు. ఎంతో చరిత్ర కలిగిన విప్లవ విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు ప్రారంభ ఉపన్యాసం చేయడానికి నన్ను ఆహ్వానించినందుకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఒకపక్క ప్రభుత్వాలు విద్యార్థులకు శాస్త్రీయత లేని పాఠ్యాంశాలను చెప్పి కుల మత వర్గ ప్రాంత వివక్షతలను పునాది మెట్టుగా తమ యొక్క అధికారాన్ని చలాయించుకునే రీతిలో విద్యా వ్యవస్థను తయారు చేసిందని తెలిపారు ఈ వ్యవస్థలో విద్య వైద్యం ఉచితంగా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు వాటిని కార్పొరేట్ వ్యాపార సరుకుగా మార్చాయనీ దుయ్యబట్టారు. ఎంతో మంది యువత ప్రభుత్వ వ్యతిరేక విధానాల మీద మాట్లాడాల్సినటువంటిది ఉన్నప్పటికీ నేడు వారందరిని మతం మత్తులో ఉంచి తమ యొక్క అధికారం చలామణి చేసుకోవడానికి చైతన్యవంతమైన సమాజాన్ని రాకుండా రూపుమాపడానికి తమకున్న అన్ని అవకాశాలను ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తెలిపారు.

అనంతరం పిడిఎస్ యు నాయకురాలు దీపా లక్ష్మి అధ్యక్షతన ×నూతన జాతీయ విద్యా విధానం- కర్తవ్యం అనే అంశంపై హెచ్సీయూ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం క్రమక్రమన విద్యార్థులకు విద్యను దూరం చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ విద్య అందరి ద్రాక్షగా మార్చడానికి ప్రభుత్వం చేసిన కుట్రలో ఒక భాగం అని దీని అమలను వ్యతిరేకించడమే ప్రగతిశీల విద్యార్థుల యొక్క కర్తవ్యమని ప్రబోధించారు. అంతేకాకుండా విద్యలో మతఛాందస భావజాలంను చెప్పించి విద్యార్థుల మెదలను మత ఉన్మాదులుగా మార్చే ప్రక్రియను బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తుందని దానికి వెసులుబాటుగానే నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చిందని తెలిపారు. పిడిఎస్యు ఈ 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా తీర్మానం చేసి రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మార్చాలని అదేవిధంగా ఆశిస్తూ భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమించే ప్రగతిశీల శక్తుల చైతన్యాన్ని పెంపొందించే దిశగా పోరాటాలను కర్తవ్యాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జాతీయ నాయకుల పి.మహేష్ పి.డి.ఎస్.యూ జే.న్.యూ నాయకులు సౌరవ్,ఢిల్లీ నాయకులు రోహిత్, తమిళనాడు ఆర్.ఎస్.వై.ఎఫ్ బాలరాజు, పంజాబ్ స్టూడెంట్స్ యూనియన్ ధీరజ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే.భాస్కర్.ఎం.వినోద్,తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు, జన్నారాపు రాజేశ్వర,డి.శ్రీకాంత్, మంద నవీన్, సంతోష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఆర్ గౌతమ్ కుమార్ జి మస్తాన్ , జగజంపుల తిరుపతి, డి.ప్రణయ్ కుమార్,కే.శ్రీనివాస్, మామిడాల ప్రవీణ్. కోశాధికారి కే రానా ప్రతాప్. ఆహ్వాన సంఘం నాయకులు రాచర్ల బాలరాజు ఎలకంటి రాజేందర్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీతో జీవించడమే మానవీయ ధర్మం

## శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి



**భీమదేవరపల్లి:జనవరి 06(జనం సాక్షి)**ఎవరినీ మోసం చేయకుండా నీతి, నిజాయితీతో జీవించడమే నిజమైన మానవీయ ధర్మమని తోగుట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి నిర్వహించిన 1100 కిలోల పెరుగుతో ధధి స్నానాభిషేక మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధర్మ మార్గాన్ని విడనాడకుండా భక్తితో జీవించాలని,అందరితో ప్రేమగా మెలగాలని, ఎవరినీ కష్టపెట్టకూడదని భక్తులకు సూచించారు. మోసం లేని జీవితం, నీతి నిజాయితీతో కూడిన ప్రవర్తనే ధర్మానికి నిజమైన అర్థమని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తుల కోసం ఆలయ చైర్మన్ కాసం రమేష్ గుప్తా ఆధ్వర్యంలో సుమారు 5000 మంది భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన సాంస్కృతిక కళాబృందాలు, భజన బృందాల నడుమ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి చిందులేస్తూ, ఆటపాటలతో రామ నామ స్మరణ చేస్తూ భక్తులను ఉల్లాసపరిచారు. వేకువజామున ప్రారంభమైన స్వామివారి ధధి స్నానాభిషేకంతో వేడుకలు ప్రారంభమై సుమారు నాలుగు గంటల పాటు భక్తి, ఆనందోత్సాహాలతో కొనసాగాయి. ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్ గద్ద కుమారస్వామి, ఉపసర్పంచ్ మిర్యాల రాణి రాజు, మాజీసర్పంచ్ గద్ద సమ్మయ్య,గద్ద సంపత్, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, వంగ రవీందర్,కాసం జ్ఞాని ప్రశాంత్,విని శెట్టి వెంకట్,ఉప్పు గంటి రమాదేవి,జైపాల్ రెడ్డి తిరుపతి, దివాకర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్షయ వ్యాధి నివారనే లక్ష్యం

## మండల వైద్యాధికారి కే. స్పందన



**ఆత్మకూరు, జనవరి 6 (జనం సాక్షి):**జిల్లా అధికారుల ఆదేశానుసారం ఆత్మకూరు మండల కేంద్రంలోని నీరుకుళ్ళ, పెంచికలపేట ఆరోగ్య ఉప కేంద్రంల యందు టి బి ముక్తుభారత్ అభియాన్ నిర్వహించారు. మండల వైద్యాధికారి కే. స్పందన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ లక్ష్యమని దీని నివారణ కోసం ప్రజలందరు సహకరించాలని కోరారు. ఈ క్యాంపు నందు వ్యాధికి గురయ్యే వ్యక్తులను పరీక్షించి పోర్టబుల్ మొబైల్ ఎక్స్రే ద్వారా తీయించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి పరీక్షలో 97 మంది అనుమానితుల్ని పరీక్షించడం. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కే స్పందన, డాక్టర్ కే నర్సింగరావు ,రేడియో గ్రాఫర్స్ ఏ భాస్కర్, బి మహేష్ లు, సూపర్వైజర్లు కే సంపత్,, పి అనిల్ కుమార్,, ఏఎన్ఎంలు మమత, సజీనా ఆశా లు లావణ్య, పూలమ్మ, ఉమా ,అనిత, గీత ,వజ్రా తదితరులు అందరు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే స్కూల్ గేమ్స్‌కు ఎంపికైన విద్యార్థిని సన్మానించిన జిల్లా విద్యాశాఖధికారి

**ఏటూరునాగారం,జనవరి 06(జనంసాక్షి).**మండలం లోని జడ్పిహెచ్ఎస్ ఏటూరునాగారం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి వసంత విశాల్ సాయి యాదవ్ ఎస్ జి ఎఫ్ ఐ సిఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే స్కూల్ గేమ్స్ పోటీలలో స్వర్ణ పతకం సాధించి, జాతీయ స్థాయి కరాటే స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థ్ రెడ్డి విశాల్ సాయి ని శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే మండల విద్యాశాఖాధికారి కొయ్యడ మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, కరాటే కోచ్ ఎండి హుస్సేన్, ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బు కార్యక్రమంలో పాల్గొని విశాల్ సాయిని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# సీఎం సహాయక నిధి చెక్కుల పంపిణీ

**గూడూరు,జనవరి 06(జనంసాక్షి):**సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఒక వరమని నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి సీతానగరం సర్పంచ్ భూక్య మంగీలాల్ అన్నారు. సీతానగరం గ్రామానికి చెందిన దొడ్డ సురేష్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది,ఇటీవల ఇంటికి రావడంతో అతనికి సీఎం సహాయక నిధి నుండి 60వేల రూ.,ల చెక్కును మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ ఆదేశాలమేరకు మంగళవారం ఎడ్ల నరేష్ రెడ్డి, సర్పంచ్ భూక్య మంగీలాల్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈసందర్భంగా దొడ్డ సురేష్ కాంగ్రెస్ ప్రభుత్వానికి,మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎడ్ల నరేష్ రెడ్డి, సర్పంచ్ భూక్య మంగీలాల్ కు వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ తౌట్ రెడ్డి నరేందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు మాసాడి మల్లేష్,వార్డ్ మెంబర్ శ్రీను,పార్టీ సీనియర్ నాయకులు రాజిరెడ్డి,దేవేందర్,రవీందర్ రెడ్డి,మైదం ఏకాంతం,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత మనిషికి ప్రాణ భద్రత



**చింతలమనేపల్లి జనవరి 6 (జనం సాక్షి)**మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు కౌటాల సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించచరు. అనంతరం చత్రపతి శివాజీ చౌరస్తా వద్ద వాహనదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నియమాలపై అవగాహన లేకపోవడం కంటే నిర్లక్ష్యమే ఎక్కువ. హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అలవాట్లు అనేక కుటుంబాలను విషాదంలోకి నెడుతున్నాయి. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో బాధ్యత భావాన్ని పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రోడ్డు భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి వాహనదారుడి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ ప్రమాదాల అవగాహన కొరకు గ్రామాల బాట

## ఖానాపూర్ విద్యుత్ శాఖ ఏ ఈ రాంసింగ్

**ఖానాపూర్ రూరల్ 6 జనవరి (జనం సాక్షి):** విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని వారానికి మూడురోజులు ఒక్కో గ్రామం ఎంచుకొని ఆ గ్రామంలో విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఖానాపూర్ విద్యుత్ శాఖ ఏ ఈ రాంసింగ్ అన్నారు. మంగళవారం లింగపూర్ గ్రామంలో,మస్కపూర్ గ్రామంలోని రైతులకు,విద్యుత్ వినియోగదారుల కు విద్యుత్ సమస్యలు ఏమైనా వస్తే విద్యుత్ సిబ్బంది కి సమాచారం ఇవ్వాలని కోరారు. సొంత నిర్ణయం తీసుకొని విద్యుత్ ప్రమాదాలకు గురికాకూడదని అన్నారు. గృహజ్యోతి పథకం వాడుకొని లబ్ధిదారులు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు ధోనికేని దాయనంద్ లక్ష్మి,నవీన్ యాదవ్ లు పాల్గొన్నారు.

# నకిలీ వైద్యుల పై ఆకస్మిక తనిఖీలు

**వరంగల్ బ్యూరో, జనవరి 06 (జనం సాక్షి) :** ప్రజల ఆరోగ్య భద్రతను పరిరక్షించడమే ముఖ్య లక్ష్యంగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా, ఎల్కతుర్తి మండలం పరిధిలోని దామేరా ప్రాంతంలో నకిలీ వైద్యులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీలు చైర్మన్ డా . మహేష్ కుమార్ మరియు రిజిస్ట్రార్ డా డి. లాలయ్య కుమార్ ల ఆదేశాల మేరకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జన్ను కిరణ్ కుమార్ తో సంయుక్తంగా తెలంగాణా మెడికల్ కౌన్సిల్ బృందం కలిసి చేపట్టబడ్డాయి.

తనిఖీల సందర్భంగా స్వర్గం సతీష్ బాబు అనే వ్యక్తి, ఎటువంటి గుర్తింపు పొందిన వైద్య అర్హతలు లేకుండా, తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో నమోదు కాకుండానే అక్రమంగా అల్లోపతి వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించబడింది. అతని వద్ద సుమారు రూ. 20,000/- విలువైన ఔషధాలు లభించాయి. అదేవిధంగా, ఫార్మసీ లైసెన్స్ లేకుండా కొన్ని షెడ్యూల్‌ఉహెచ్ ఔషధాలను నిల్వ చేసి వినియోగిస్తున్నట్లు తనిఖీలలో తేలింది. ఈ చర్యలు ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయి. ఈ అంశాలపై అతనిపై నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ ఎం సి) చట్టం, తెలంగాణ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ (టి ఎన్ పి ఆర్) చట్టం, అలాగే డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

చిర్రా ఉదయ్ చందర్ అనే వ్యక్తి గత నాలుగు సంవత్సరాలుగా ఎల్కతుర్తి ప్రాంతంలో కేవలం ఇంటర్మీడియట్ అర్హతతో, తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో ఎలాంటి నమోదు లేకుండానే అక్రమంగా అల్లోపతి వైద్య ప్రాక్టీస్ చేస్తున్నట్లు నిర్ధారణ అయింది.



అతనిపై ఎన్ ఎం స చట్టం మరియు టీఎంపీఆర్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. నకిలీ వైద్యుల వద్ద చికిత్స పొందడం వల్ల తప్పు మందుల వినియోగం, వ్యాధుల తీవ్రత పెరగడం, అవయవాలకు శాశ్వత నష్టం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయం, అలాగే ఆర్థిక దోపిడీ వంటి తీవ్రమైన సమస్యలు ఏర్పడుతున్నాయి. సరైన అర్హతలు లేని వ్యక్తులు ఇచ్చే చికిత్సలు అనేక సందర్భాలలో ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెట్టుతున్నాయి.

# ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు...!

బాబు అంటూ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఇక ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కిలో బ్రాయిలర్ కోడి మాంసం ధర రూ. 280 నుండి రూ. 300 ఉండగా, లైవ్ బాయిలర్ కోడి కిలో ధర రూ. 170 నుండి 180గా పలుకుతోంది. ఫారం కోడి విషయానికి వస్తే కిలో ధర రూ. 180 నుండి 200 ఉండగా ఇప్పుడు రూ. 250 నుండి 280 వరకు పలుకుతుంది. అయితే గత కొన్ని రోజులుగా చైన్, కోడిగుడ్ల ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికి ఎప్పుడూ ఈ స్థాయిలో చైన్, కోడిగుడ్ల ధరలు పెరగలేదని చైన్, కోడిగుడ్ల ప్రియులు ఆవేదన చెందుతున్నారు. డిసెంబర్ చివరి వారం నుండి ఈ ఏడాది మొదటి వారం చైన్ ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దీంతో ప్రస్తుతం మర్కెట్‌లో కేజీ చైన్ రూ. 280 నుండి రూ. 300 పలుకుతుంది.

**కోళ్ల ఫారాలలో తగ్గిన కోళ్ల ఉత్పత్తులు...**

చైన్ ధరలు భారీగా పెరగడానికి కారణం రానున్న సంక్రాంతి పండుగ, మేడారం జాతరతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలే కారణం అని అంటున్నారు చైన్ వ్యాపారులు.

తెలంగాణ పల్లెల్లో డిసెంబర్ లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో దావత్ ల జోరు తీవ్రంగా కొనసాగింది. అంతేకాక సర్పంచులుగా బరిలో నిలిచిన అభ్యర్థులు ఇంటింటికి కిలో చైన్ పంపిణీ కార్యక్రమాలను సైతం చేపట్టారు. దీంతో చైన్ వినియోగం భారీగా పెరగడంతో కోళ్ల ఫామ్ లలో కోళ్ల నిలువలు బాగా తగ్గిపోయాయని కోళ్ల ఫాముల వ్యాపారులు తెలిపారు. మరి కొద్ది రోజుల్లో అంటే సంక్రాంతి పండుగ, మేడారం జాతర వరకు కిలో చైన్ కు రూ. 400 వరకు ధర పెరిగే అవకాశం ఉందని చైన్ షాప్ యజమానులు, కోళ్ల ఫాముల వ్యాపారులు అంటున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం మార్కెట్లో వినియోగదారులు ఏం కొనేటట్టు లేదు.... ఏం తినేటట్టు లేదు... అన్నట్లుగా తయారైందని ఆవేదన చెందుతున్నారు.

# సిబ్బంది వసతి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

సమావేశంలో ములుగు ఓఎస్డీ శివం ఉపాధ్యాయ,ఏటూరునాగారం ఏఎస్పి మనన్ బట్,ములుగు డిఎస్పి రవీందర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు

జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన సర్పంచ్ స్వరూప రవి



**స్టేషన్ ఘన్ పూర్,జనవరి 06 (జనంసాక్షి) :** నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ముక్కెర స్వరూప రవి యాదవ్, ఉప సర్పంచ్ గోవింద్ కిష్టయ్య ( ఇసాక్), వార్డు సభ్యులు డివిజన్ కేంద్రంలోని ఆర్డిఓ డీఎస్ వెంకన్నను, ఏసిపి భీమ్ శర్మ ను, తాహసిల్దార్ వెంకటేశ్వర్లును తదితర అధికారులను మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భం గా నూతన సర్పంచ్ ముక్కెర స్వరూప రవి యాదవ్ ను అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవింద్ కిష్టయ్య (ఇసాక్), వార్డు సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రమణ్య స్వామి వార్షికోత్సవం

**బోథ్, జనవరి 06 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని సుబ్రమణ్య స్వామి వార్షికోత్సవాన్నీ మంగళవారం పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప స్వామి సన్నిధానని నుండి పురవీధుల గుండా మార్కండేయ ఆలయం వరకు స్మరణతో భక్తిగీతలతో చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు...

**ములుగు బ్యూరో, జనవరి 6 (జనం సాక్షి) :** మంగళవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలో గల బిట్స్ పాఠశాలలో రవాణాశాఖ అధికారులు స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ మీద అవగాహన కలిగి ఉండాలని రవాణా శాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ తెలియజేశారు. దీంతోపాటు రోడ్డు భద్రత పట్ల మరియు ట్రాఫిక్ రూల్స్ పట్ల విద్యార్థులకు క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 80 మంది విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వడం



జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు బారాగాడి శ్రీనివాస్,వై. వినోద్ రెడ్డి మరియు రవాణా శాఖ సిబ్బంది బిట్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్, మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయక నిధి చెక్కుల పంపిణీ

**మహబూబాబాద్ ప్రతినిధి జనవరి 06 (జనం సాక్షి) :** మహబూబాబాద్ శాసనసభ్యులు డా,,భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు సీతానగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాసాడి మల్లేష్ నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతానగర్ గ్రామ సర్పంచ్ భూక్యా మంగీలాల్ మాట్లాడుతూ సీతానగరం గ్రామనికి చెందిన దొడ్డ సురేష్ అనారోగ్యంతో హాస్పిటలైజేషన్‌కు గురైనందున సీఎం సహాయక నిధి నుంచి మంజూరైన రూ. 60,000 విలువైన చెక్కును ,సర్పంచ్ భూక్య మంగీలాల్ నాయక్ బాధితునికి సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ గతంలో లేని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అండగా ఉన్నారని వారు అన్నారు.



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తౌట్ రెడ్డి నరేందర్ రెడ్డి, వార్డు సభ్యుడు శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు రాజిరెడ్డి, దేవేందర్, రవీందర్ రెడ్డి, మైదం ఏకాంతం తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ సీఎం సహాయక నిధి పేదలకు, బాధితులకు ఎంతో ఊరట కలిగిస్తోందని పేర్కొన్నారు.

# తండాల గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం..

**18న మహబూబాబాద్‌లో లంబాడి హక్కుల పోరాట సమితి ఘన సభ..**



**మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 6 (జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లా గిరిజన చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిర్భవించనుంది. లంబాడి హక్కుల పోరాట సమితి నిరంతర ఉద్యమాల ఫలితంగా తండాలు, గూడాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం సాధ్యమైంది. ఈ నేపథ్యంలో ఆయా గ్రామపంచాయతీల్లో ప్రజాభీష్టం సాధించిన ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మానుకోట జిల్లా కమిటీ నిర్ణయించింది. ఈ నెల జనవరి 18న, మహబూబాబాద్ జిల్లా పరిధిలోని తండాల గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన సభను మానుకోట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ తెలిపారు. ఈ సభను లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్‌లో లంబాడీ తండాల గ్రామపంచాయతీల్లో ప్రజల విశ్వాసాన్ని పొందిన ప్రజాప్రతినిధులను గౌరవించడమే ఈ సభ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గిరిజనుల హక్కుల సాధనలో ప్రజాప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలకు లంబాడి సమాజం తరఫున కృతజ్ఞతలు తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని వివరించారు. ఈ ఆత్మీయ సన్మాన సభకు పార్టీలకు అతీతంగా, జెండాలుఉఅజెండాలకు అతీతంగా లంబాడీ తండాల ప్రజాప్రతినిధులు అందరూ తప్పకుండా హాజరుకావాలని జిల్లా కమిటీ పేరుపేరునా ఆహ్వానం తెలిపింది. ఇది రాజకీయ వేదిక కాదని, గిరిజన ఐక్యతను చాటే వేదికగా నిలిచి, తండాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణ దిశగా ఇలాంటి ఐక్య కార్యక్రమాలు మరింత బలోపేతం కావాలని బోడ రమేష్ నాయక్ స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**బచ్చన్నపేట జనవరి 6 ( జనం సాక్షి) :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఆలింపుర్ గ్రామంలోని దుర్గమ్మ గుడి ఆవరణలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో మహేష్ అనే వ్యక్తి ఒకరు మృతి చెందారు వివరాలు ఇలా ఉన్నాయి జిల్లాలోని కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన మహేష్. యాకన్న ఇద్దరూ కుటుంబ సభ్యులతో సోమవారం కొమురవెల్లి దేవస్థానం దర్శనానికి పోయి మంగళవారం తిరిగి వస్తుండగా అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించవోయి ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. కాగా మొన్నటివరకు శబరిమల మాల ధరించిన వీరు కొమురవెల్లి మల్లన్నను సతి సమేతంగా దర్శించుకొని వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానిక ఎస్సై ఎస్. తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు. కాదా మహేష్ కు భార్య ఇద్దరు కుమారులు యాకయ్యకు కుమారుడు కుమార్తె ఉన్నారు. వీరికి గాయాలు కాగా ఏరియా ఆసుపత్రికి తరలించారు

# సైబర్ నేరాల నియంత్రణపై సమీక్ష




**మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 6 (జనం సాక్షి) :**జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు బ్యాంకులు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో బ్యాంక్ అధికారులతో సైబర్ నేరాల నియంత్రణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ , ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, లింక్‌ల ద్వారా ఖాతాల నుంచి డబ్బు కొట్టివేత, ఓటీపీ షేరింగ్ వంటి ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే బాధితులు 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వడం లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం వల్ల నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని సూచించారు. బ్యాంక్ అధికారులు ఖాతాదారులకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఎస్పీ ఆదేశించారు.

# ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్




**వరంగల్ ప్రతినిధి, జనవరి 6 (జనంసాక్షి):** జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ పట్టణాల పరిధిలో ముసాయిదా ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే గత డిసెంబర్ 31న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసి, అన్ని మున్సిపాలిటీల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపారని గుర్తు చేశారు. వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, వాటిని పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇంకనూ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, తుది జాబితాను వెలువరించకముందే గడువు (జనవరి 8) లోగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేయాల్సిన వాటిని తగిన ఆధారాలు పరిశీలించి తప్పనిసరిగా సవరిస్తామని, ఈ విషయంలో రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో డూప్లికేషన్ లేకుండా, ఇతర వార్డుల పరిధిలో ఉన్న ఓటర్లను వారు నివసిస్తున్న వార్డు పరిధిలోని ఓటరు జాబితాలోకి చేర్చడం, కుటుంబ సభ్యులైన ఓటర్లు అందరూ సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముసాయిదా జాబితాలో ఎక్కడైనా మరణించిన వారి ఓట్లు, రెండు చోట్ల నమోదైన ఓట్ల సమాచారం తెలిస్తే, తగిన ఆధారాలతో వివరాలు అందించాలని, వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని అన్నారు. అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, వాటిని పరిష్కరించిన మీదట ఈ నెల 10న తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజేపీ నుండి హరిశంకర్, ఏఐఎంఐఎం – సయ్యద్ ఫైజుల్లా, వైఎస్సార్ సిపి – రజనీకాంత్, టిడిపి – శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

# డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



పాలకుర్తి, జనవరి 06(జనంసాక్ష) నూతన సంవత్సరం డీటీఎఫ్ 2025 సంవత్సరం క్యాలెండర్ను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి వర్కల వేదవతి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేదవతి మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో డీటీఎఫ్ ప్రముఖంగా పని చేస్తోందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల సాధించడంలో ఈ సంఘం పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పోతుగంటి నర్సయ్య, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి శరీఫ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు చిదురాల శ్రీనివాస్, దేవగిరి సూర్యప్రకాశ్, కమలాకర్, అశోక్, మెహరున్నీసా, విజేం దర్ పాల్గొన్నారు.

# పాఠశాలలో భరోసా టీం అవగాహన



**కాటారం జనవరి 6 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కాటారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ మరియు ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో భరోసా టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా టీం సభ్యులు విద్యార్థినులకు గుడ్ టచ్ ఉ బ్యాడ్ టచ్, పిల్లలపై జరుగుతున్న దుర్వినియోగం, పోక్సో చట్టం అంశాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ మరియు వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, విద్యార్థినుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎవరు అనుచితంగా లేదా అసభ్యంగా ప్రవర్తించినా ధైర్యంగా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# స్కూల్‌లో యూరినల్స్‌ను నిర్మించిన డిఎన్ఆర్ ట్రస్ట్




ఏటూరునాగారం, జనవరి 06(జనంసాక్షి) : జడ్పీ హెచ్ఎస్ రామన్నగూడెం లో పాఠశాల హెడ్ మాస్టర్ కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా ములుగు జిల్లా విద్యా శాఖ అధికారి ఎ సిద్ధార్థ రెడ్డి, మానిటరింగ్ అధికారి శ్యామ్ సుందర్ రెడ్డి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్స్ అర్షం రాజు, సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, ఉల్లాస్ కోఆర్డినేటర్ కృష్ణ బాబు, బాలరాజు, ఇర్సవడ్ల వెంకన్న, రాంచందర్, దొడ్డ కృష్ణ, కోడి గోపాల్, పిఎస్ హెచ్ఎం నటరాజ్ పాల్గొన్నారు. సుమారు 1.30,000/- రూపాయలతో బాయ్స్ యూరినల్స్ ను నిర్మించి పాఠశాల కు ఇచ్చిన దాత డిఎన్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు దొడ్డ ప్రతాప రెడ్డి హాజరైనారు. ముందుగా బాయ్స్ యూరినల్స్ ను జిల్లా విద్యా శాఖ అధికారి ఎ సిద్ధార్థ రెడ్డి, రామన్నగూడెం గ్రామ సర్పంచ్ గద్దల నవీన్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

# గుండెపోటుతో విద్యుత్ లైన్‌మెన్ మృతి



**గూడూరు, జనవరి 06 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన రౌతు మహేందర్ భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ గా విధులకు హాజరయ్యేందుకు మంగళవారం ఉదయం మహబూబాబాద్ కు వెళ్తున్న క్రమంలో గూడూరు మండలం మచ్చర్ల గ్రామ సమీపంలో చాతిలో నొప్పి రావడంతో,అక్కడిక్కడే కింద పడిపోగా,అక్కడున్న స్థానికులు హుటాహుటిన గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా గుండెపోటుతో మృతి చెందాడని వైద్యులు తెలిపారు.

# రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, జనవరి 6, (జనంసాక్షి) :** రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలంలో గల టోల్ ప్లాజా వద్ద 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు – 2026 పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, జాతీయ రహదారుల సంస్థ జి.ఎం.(టి), పి.డి. _.ఎన్. అజయ్ మణికుమార్ లతో కలిసి వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, సురక్షతంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరణానికి గురవుతున్నారని, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన కండిషన్ లో ఉన్న వాహనాన్ని మాత్రమే ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ లో మాట్లాడవద్దని, ట్రాఫిక్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రహదారులపై వేగ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# 9న భైంసాకు బండి సంజయ్

**సర్పంచుల సన్మాన కార్యక్రమానికి రానున్న కేంద్ర మంత్రి**

**భైంసా జనవరి 06 ( జనంసాక్షి) :** భైంసాలో ఈనెల తొమ్మిదిన ఏర్పాటు చేస్తున్న విజయ్ వచ్చా కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ వస్తున్నట్లు ఎమ్మెల్యే రామరావ్ పటేల్ తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే ముధోల్ నియోజకవర్గంలో బిజెపి అత్యధిక సర్పంచ్ లు తమ స్థానాలు సాధించినందున భైంసాలో విజయోత్సవానికి సిద్ధమవుతుంది ముధోల్ కాషాయ సైన్యం ముధోల్ చరిత్రలో ఎన్నడు లేని విధంగా కమలనాథులు అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు. ముధోల్ కాషాయ దళపతి ఎమ్మెల్యే రామన్న సైన్యం తిరుగులేని విజయాన్ని సాధించింది. బిజెపి శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపడానికి హిందూ టైగర్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ భైంసా కు రాబోతున్నారు. ఈ నెల 9న అందరి అభిమాననాయకుడు బండి సంజయ్ భైంసా కు వస్తుండడం తో కాషాయ శ్రేణుల్లో జోష్ పెరిగింది. సన్మాన కార్యక్రమనికి నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ పిలుపు నిచ్చారు. చరిత్రత్మాక విజయం తో రానున్న ఎన్నికల్లో మరింత దూసుకు పోవడానికి కమలదళం ముందుళ్తుంది.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**జిల్లా రవాణా అధికారి గోపినాథ్**



**లక్షట్టిపేట (జనంసాక్షి) :** రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి గోపీనాథ్ తెలిపారు. మంగళవారం ఉత్సవాలలో భాగంగా లక్షట్టిపేట మండల కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో ఎం వి ఐ లు సిహెచ్. రంజిత్ కుమార్, ఏ. కిషోర్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షతంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నియంత్రిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల బస్సుల ధ్రువపత్రాలు, స్థితిగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డోన్ డామినిక్, ప్రిన్సిపాల్ జోసెఫ్, సంబంధిత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పాలకుర్తిలో ఓసీ జేఏసీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**పాలకుర్తి, జనవరి 06(జనంసాక్షి) :** ఈ నెల 11న ఓసీ జేఏసీ సింహగర్జన వాల్ పోస్టర్ ను మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం బాధ్యులు అవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఓసీ హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని పిలుపునిచ్చారు. 11న వరంగల్లో జరిగే సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్వాల నరసింహరెడ్డి, గంగు శ్రావణ్ కుమార్. పబ్బా సంతోష్, జొన్న వెంకట్ రెడ్డి. రాంరెడ్డి, సుధాకర్రెడ్డి. ఇంద్రారెడ్డి. పాల్గొన్నారు.

# గాలి పటాలతో ఆనందం

**చైనా మాంజాతో ప్రమాదం.....**

**ములుగు/వెంకటాపూర్,జనవరి06(జనం సాక్షి) :** ములుగు జిల్లా అటవిశాఖాధికారి ములుగు ఆదేశానుసారంగా చైనా మాంజా వాడిన చట్ట కత్యా నేరం అని పోస్టర్లను జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పాలంపేట కు వారియర్ జె.వి.ఎస్ చంద్రశేఖర్ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. చైనా మాంజా ద్వారా పక్షులు, మనుషులు శతగాత్రులు అవుతారని ఈ సంక్రాంతి పండుగకి గాలిపటాలు ఎగుర వేసేటప్పుడు చైనా మాంజా వాడవద్దని, సంక్రాంతి పండుగ పశుపక్షస్థలతో ఆనందంగా గడపాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, శ్రీనివాస్, ఏడుకొండలు, కళ్యాణి,జగదీష్,రవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

